

## పార్లమెంట్ బరిలో సై..

**డాక్టర్ రామగల్ల పరమేశ్వర్**

ఎంపీగా నిలిచేందుకు సమాయత్తం

రెండు సార్లు ఎంపీగా పోటీ..

కాంగ్రెస్ టికెట్ ఇస్తే గెలుస్తాననే ధీమా

సింపతీ కలిసి వచ్చే అవకాశం..

8లో


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 223 గురువారం | 07 మార్చి 2024 | పేజీలు : 10 | వెల రూ. 5





# కాంగ్రెస్‌లో.. కోల్డ్‌వార్

- చేరికలు వద్దు.. పాత కార్యకర్తలే ముద్దు
- వలసలపై సీనియర్ల పెదవి విరుపు
- కొత్తగా వచ్చే వారిని నిలువరించాలంటూ సూచన
- పార్టీకోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలంటూ విజ్ఞప్తి
- వరంగల్‌లో అసంతృప్తుల ప్రత్యేక సమావేశం

'ఎప్పుడు సంపద కలిగినప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్.. దెప్పలుగ చెరువు నిండిన గప్పలు పదివేలు చేరు గదరా సుమతీ' అన్నట్లుగా వరంగల్ రాజకీయాలు మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి, నాయకులకు వ్యతిరేకంగా పనిచేసిన వారంతా నేడు ఆ పార్టీ అధికారంలోకి రాగానే అందులో చేరేందుకు క్యూ కట్టడం వివాదాస్పదంగా మారుతోంది. కొత్త చేరికలపై సీనియర్లు పెదవి విరుస్తున్నారు. చేరికలు వద్దు.. పాత కార్యకర్తలే ముద్దు అంటున్నారు. వారిని నిలువరించాలంటూ సూచిస్తున్నారు. లేకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఎండనకా.. వాననకా కష్టపడి పనిచేసిన వారికి నిరాశ తప్పదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వారితో పార్టీకి నష్టమే తప్ప లాభం ఏమీ ఉండదంటున్నారు. అవకాశవాదులు పార్టీలోకి వస్తే బీఆర్ఎస్ పరిస్థితి పునరావృతం అవుతుందంటూ హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు అసంతృప్తులంతా గురువారం వరంగల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీకోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. - వరంగల్ వాయిస్, వరంగల్



వివరాలు 2లో..



పాఠకులకు, ప్రకటనకర్తలకు, జర్నలిస్టు మిత్రులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, భక్తజనకోటికి **మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు..**

మహిళామణులకు **అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు..**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కార్యాలయాని సెలవు.. పున: దర్శనం శనివారం..

## ఎస్బీఐ ఎదుట కాంగ్రెస్ ధర్నా



10లో



## శివరాత్రి సందర్భంగా.. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

10లో




ఓం నమఃశివాయ

మహాశివరాత్రి జాతర శుభాకాంక్షలు..

మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

తేది.7-3-2024 నుండి 11-3-2024 వరకు

శ్రీశ్రీశ్రీ రుద్రేశ్వరస్వామి వారి వేయి స్థంభముల దేవాలయం

తేది. 8- 3-2024 శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం, శ్రీ రుద్రేశ్వరి రుద్రేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం

తేది. 9-3-2024 శనివారం సుప్రభాతం, గణపతిపూజ, రుద్రాభిషేకం, నాగవెల్లి

తేది. 10-3-2024 ఆదివారం సుప్రభాతం, గణపతిపూజ, రుద్రాభిషేకం, అన్నపూజ

తేది. 11-3-2024 సోమవారం సుప్రభాతం, గణపతిపూజ, మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, శ్రీ ఆంజనేయ స్వామి వారికి చందనోత్సవం, ఆకుపూజ, పూర్ణాహుతి, మహాబిల్వార్చనలు జరుగును

గంగు ఉపేంద్రశర్మ ఆలయ ప్రధాన అర్చకులు కార్యనిర్వాహణాధికారి, ఆలయ సిబ్బంది

శ్రీశ్రీశ్రీ రుద్రేశ్వరస్వామి వారి వేయి స్థంభముల దేవాలయం, హన్మకొండ.

# కాంగ్రెస్‌లో.. కోల్డ్ వార్






**చేరికలు వద్దు..**
**పాత కార్యకర్తలే ముద్దు**

**వలసలపై సీనియర్ల పెదవి విరుపు**

**కొత్తగా వచ్చే వారిని నిలువరించాలంటూ సూచన**

**పార్టీకోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలంటూ విజ్ఞప్తి**

**వరంగల్‌లో అసంతృప్తుల ప్రత్యేక సమావేశం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు కాంగ్రెస్ లో కోల్డ్ వార్ మొదలైంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి, నేతలకు వ్యతిరేకంగా పనిచేసిన వారంతా నేడు ఆ పార్టీలోకి చేరేందుకు క్యూ కట్టడంపై నిజమైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరి సపోర్టు లేకుండానే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఎండనకా..వాననకా కష్టపడి పనిచేసిన తీరును గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు మినహా మిగిలిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో పార్టీ కోసం ప్రాణం ఇచ్చే సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రధాన భూమిక పోషించిన విషయాన్ని మరువరాదంటున్నారు.

## అసంతృప్తుల ప్రత్యేక సమావేశం..

స్వలాభం కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులంతా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూ కట్టడంపై సీనియర్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేరికలు వద్దు..పాత కార్యకర్తలే ముద్దు అంటున్నారు. కొత్త వారిని పార్టీలోకి చేర్చుకోవద్దంటూ సూచిస్తున్నారు. ఈ మేరకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మంత్రి కొండా దంపతులకు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన నేత ఆధ్వర్యంలో గురువారం నగరంలోని టింబర్ డిపోలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 150నుంచి 200మంది కార్యకర్తలు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కొత్త చేరికలతో పార్టీకోసం కష్టపడిన వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్వలాభం కోసం పార్టీ మారుతున్న విషయాన్ని అధిష్ఠానం గుర్తించాలని వేడుకుంటున్నారు. కుప్పలు తెప్పలుగా పార్టీలోకి వచ్చి చేరడంతో సీనియర్లు, పార్టీ కోసం పనిచేసిన వారు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. వారిని నిలువరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రాధాన్యం ఇవ్వాలి..

కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరేవారితో ఎవరికి లాభం అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. చాలా మంది నేతలు అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో చేరి సొంత ప్రయోజనాలు పొందడంపై అసంతృప్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది సంవత్సరాలపాటు పార్టీని నమ్ముకొని వ్యయ ప్రయాసలకోర్చి కుటుంబాలను సైతం కాదనుకొని కష్ట పడి చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమష్టి కృషి తోనే నేడు అధికారంలోకి వచ్చిన వైనాన్ని మరువరాదంటున్నారు. వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరుతున్నారు.

## చేరికలుండవ్..

రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చెపట్టిన వెంటనే కొత్తగా పారటీలోకి చేరికలంటూ ఏమీ ఉండవని ప్రకటించారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చిన వారికే మొదటి ప్రాధాన్యం అంటూ హామీ ఇచ్చారు. నేడు ఆయన మాటలను విస్మరించి స్వలాభం కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై మండిపడుతున్నారు. కొత్త చేరికలతో పార్టీ అప్రతిష్ఠపాలు కాక తప్పదంటున్నారు.

## మేయర్‌కు మంత్రి చెక్..

గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం సాగింది. ఈ మేరకు తన కుటుంబ సభ్యులతో కలిసి సుధారాణి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిశారు. ఇక ఆమె కాంగ్రెస్ లో చేరడం పక్కా అంటూ అందరూ అనుకున్నారు. అయితే ఆమె రాకను మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తీవ్రంగా వ్యతిరేకించినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో అధిష్ఠానం సైతం సుధారాణి చేరికను హోల్డ్ లో పెట్టినట్లు సమాచారం. అయితే మేయర్ కు పదవీ గండం పొంచి ఉన్న నేపథ్యంలో పట్టు వదలని విక్రమార్కుడిలా తన ప్రయత్నాలను చేస్తున్నట్లు పార్టీ శ్రేణులు చెప్పుకొంటున్నారు. ఆమె రాకను ఇటీవల కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సైతం వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# శివాలయాలు ముస్తాబు

**కాకతీయ కళావైభవం వేయిస్తంభాల గుడి**

**శివరాత్రి వేడుకలకు సిద్ధం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాకతీయుల కళావైభవానికి, భక్తి పారవశ్యానికి నిలయమైన హనుమకొండ వేయి స్తంభాల దేవాలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శివరాత్రి ఉత్సవ వేడుకల ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. భక్తి భావంతో పాటు ఆలయంలో శిల్పకల ఉట్టిపడుతుంది. వేయి స్తంభాల దేవాలయాన్ని త్రికుటాలయంగా పిలుస్తారు. ఈ దేవాలయంలో శివలింగాన్ని రుద్రేశ్వర స్వామిగా కొలుస్తారు. అంతేకాదు వేయిస్థంభాల దేవాలయానికి మరో విశిష్టత ఉంది. శివరాత్రికి ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. వేలాదిగా భక్తులు స్వామి వారిని అభిషేకిస్తారు. దీంతో ఇక్కడ శివునితోపాటు విష్టుమూర్తి, సూర్య భగవానుడు కొలువుదీరాడు. 850 ఏళ్ల ఘనచరిత కలిగి దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఆలయం. క్రీ.శ. 1163లో కాకతీయుల రాజు రుద్రదేవుడి హయాంలో వేయిస్తంభాల ఆలయాన్ని నిర్మించారు. వేయి స్తంభాలతో ఆలయంతో పాటు ఆలయానికి ఎదురుగా కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. కాకతీయులు శివభక్తులు కావడంతో వేయిస్తంభాల దేవాలయంలో భారీ ఆకారంలో ఉన్న శివలింగాన్ని ప్రతిష్టించారు. శ్కైవ క్షేత్రాల్లో సాధారణంగా శివునికి, శివలింగానికి ఎదురగా నందీశ్వరుడు ఉంటారు. కానీ వేయిస్తంభాల దేవాలయంలో బిన్నంగా సూర్యభగవానుడు కొలువై ఉంటారు. ఈ ఆలయం మరో విశిష్టతను కలిగి ఉంది. హరిహర వేదాలు రాకుండా ఆలయానికి త్రికూటాలయంగా నామకరణం చేసి శివునికి ఎడమై వైపున విష్టుమూర్తిని, ఎదురుగా సూర్యభగవానున్ని ప్రతిష్టించారు. విష్టుమూర్తి కి నిత్యకళ్యాణం మచ్చతోరణం అన్నట్లు నిత్యపూజలు జరుగుతాయి కాబట్టి విష్టుమూర్తికి ఎదురుగా నందీశ్వరుడి విగ్రహం విగ్రహం వెనకాల కళ్యాణమండపం నిర్మించారు. ఇక్కడ శివునితోపాటు విష్టుమూర్తి, సూర్యభగవానుడు నిత్య పూజులు అందుకోనేవారు. ఆలయంలోని శివలింగంపై ఉదయం 5 గంటల 30 నిమిషాలు 6 గంటల మధ్యలో సూర్యకిరణాలు నేరుగా పడతుంటాయి. శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు వేశారు. క్యూ లైన్లను ఏర్పాటు చేశారు.





## శివరాత్రి మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ వేయి స్థంబాల గుడిలో నేటి నుంచి 11వరకు జరిగే శ్రీ రుద్రేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా గురువారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శివరాత్రి మహోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ప్రముఖ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ, రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, డివిజన్ అద్యక్షుడు సైండ్ల శ్రీకాంత్ తోట పవన్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా టెంపుల్‌లో నాయిని పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 4వ డివిజన్ యాదవ్ నగర్ లో ఉన్న సాయి బాబా టెంపుల్ ను గురువారం వరంగల్ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరారు. అనతరం దేవాలయ కమిటీ సభ్యులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు బి. శ్రీధర్ యాదవ్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.కుమార్ యాదవ్, సాయిబాబా దేవాలయం కమిటీ అధ్యక్షులు జంగా రమేష్, తుల శ్రవణ్, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్ బొంగు అశోక్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మతోన్మాది చేతిలో హత్యకు గుర్కైన మట్టెవాడ సాయిబాబా గుడిలోని అయ్యగారు కుటుంబానికి మద్దతుగా హనుమకొండ లో నిరసన కార్యక్రమం చేయగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అకారణంగా కొందరిపై హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. గురువారం ఈ కేసులో పీటీసీ కోర్టుకు 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల-కిషన్, జడ్ఆర్సీసీ మెంబర్ ఎన్.శేషగిరిరావు, హనుమకొండ జిల్లా బీజేపీ కార్యదర్శి బైరి శ్రవణ్ కుమార్, రాము, భాస్కర్, శ్రవణ్ కుమార్ హాజరయ్యారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు పని చేయాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు. నడికూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 500 మంది పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బుధవారం నడికూడ మండల కేంద్రంలోని మారుతి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతిలతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను, ఇబ్బందులను ఎదుర్కొన్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని వారి సేవలను మర్చిపోనన్నారు. కొత్త, పాత వారి కలయికతో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాల్సిన గురుతర బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని, బీజేపీకి క్యాడర్ లేదని, అందుకే ఆయా పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. వారిలో నిజాయితీపరులైన వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో 20 వేల మెజార్టీ పరకాల నియోజకవర్గం నుంచి చూపిస్తామని అధిష్టానానికి మాట ఇచ్చానని, మాట నిలుపుకునేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్ హల్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్నేం మల్లారెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు భోగం కమల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే అభివృద్ధి

### కౌన్సిలర్ జయంత్ లాల్



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజీ పనులను పరకాల మున్సిపల్ కమిషనర్ కే.నరసింహ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 21వ వార్డు పరిధిలోని సుధమల్ల సమ్మయ్య వీధిలో వార్డు ప్రజల సమస్య గమనించి కౌన్సిల్ సమావేశంలో 14వ ఫైనాన్స్ నిధుల నుంచి 7లక్షల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగింది. వార్డు ప్రజల సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, సోదా రామకృష్ణ, ఏకు రాజు, పసుల రమేష్, మార్క రఘుపతి, బండి సదానందం, షబ్బీర్ అలీ, పరకాల మున్సిపల్ ఏఈ వంశీ, వార్డు నాయకులు బొల్లె భిక్షపతి, మాజీ జడ్పీటీసీ, సుధమల్ల రమేష్, దేవు స్వామి, శ్రీధర్ రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంద్ సాధన సమితి ర్యాలీ




**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని అమరధామంలో గురువారం దళిత బంద్ సాధన సమితి కన్వీనర్ ఏకు కార్తీక్ ఆధ్వర్యంలో దళిత బంధు సాధన శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోకిల మహేష్ అమరధామం నుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వరకు వినతిపత్రం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దళిత బంధు బాధితులు వెంటనే నిధులు విడుదల చేయాలని, ప్రతి ఒక్క దళిత బిడ్డ ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్, దామెర జడ్పీటీసీ జి.కృష్ణమూర్తి, సంఘం మండలం కోఆర్డినేటర్ శంకరన్న, నడికూడ మండలం చక్రపాణి, కొడపాక భాస్కర్, పరకాల టౌన్ ఏ రఘుపతి, సుమన్, దేవేందర్, పరకాల నియోజవర్గం దళిత బందు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

## ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజల సమస్యలను వెలికితీసి, వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు, సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే పోలీసులం కలిసి పనిచేద్దామని, జిల్లావ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేద్దామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అన్నారు. నూతనంగా మహబూబాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రాంనాద్ కేకన్ ను టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ను శాలువాతో సత్కరించి, యూనియన్ స్టేట్ డైరీని అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా తయారుచేయించిన జ్ఞాపికను ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ కు అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ జర్నలిస్ట్ సంఘం నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ తో పాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల రంగ, జిల్లా నాయకులు ఉమ్మగాని మధు, పద్మం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్ హెచ్ఎం ఉద్యోగులను మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశరు. ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్ఓ/ డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్.ఐ ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలన్నారు. అలాగే పెండింగులో ఉన్న 3 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. లేకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ,బడుగు ప్రజలకు సేవ అందించడంలో ఎన్ హెచ్ ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వీరిని శ్రమదోపిడికి గురిచేస్తున్నారని , కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జక్కా రాజా గౌడ్, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి, ఆర్.బీ.ఎస్.కే.డాక్టర్స్ దుర్గాప్రసాద్, రవీందర్ , మోహన్, డైక్ అనిల్ కుమార్ ,అన్వేష్, వరంగల్ జిల్లా అర్బన్ హెల్త్ సెంటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జన్ను కొర్నేల్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ నూర సంపత్ కుమార్, వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, వరంగల్ జిల్లా మెంబర్స్ విక్టోరియా, సుమ, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు యాకూబ్ పాషా, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్, సతీష్ కుమార్, సంతోష్, రవికుమార్, కుమారస్వామి, బండి రాజేష్, క్రాంతి, రామనాథం, జాన్సన్, గౌస్ పాషా, శ్రీనివాస్, వర్ణ, రజియా, సెకండ్ ఏఎన్ఎంలు చంద్రకళ, రజిని, రజిత, సునీత, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్టోరల్ బాండ్ విరాళాలు బహిర్గతం చేయాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏఐసీసీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ ల ద్వారా వచ్చిన విరాళాల వివరాలు బహిర్గతం చేయాలని వర్ధన్నపేటలోని ఎస్ బీఐ బ్యాంకు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల బీజేపీ ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధించింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని కోర్టు ప్రకటించింది, మోడీ ప్రభుత్వంచే రూపొందించబడిన ఈ వ్యవస్థీకృత పథకం, ఇది నిజంగా ఏమిటో బహిర్గతమైంది. అవినీతి, రాజ్యాంగ విలువలను నిరంతరం దెబ్బతీస్తున్న బీజేపీ (మోదీ) ప్రభుత్వం చేస్తున్న ఎలక్టోరల్ బాండ్ స్కామ్‌ను ఈ తీర్పు నిర్ద్వంద్వంగా బట్టబయలు చేసింది. ఏళ్ల తరబడి అవినీతితో మోదీ పరిపాలన దేశ సంపదను కొల్లగొడుతోంద ఆరోపించారు. 2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి అన్ని రాజకీయ పార్టీలు 1200 కోట్లకు పైగా అందుకోగా, బీజేపీ ఒక్కటే రూ.26566.11 కోట్లను అందుకుంది. ఇది మొత్తం ఎలక్ట్రికల్ బాండ్లలో 55 శాతం ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అప్సర్, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, శ్రీలత, తుమ్మల రవీందర్, వర్ధన్నపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర మాలతి రెడ్డి, మాజీ సర్పంచ్ లచ్చిరాం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సమ్మయ్య జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుస్స శివశంకర్ పుట్టిన రోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరల్డ్ పద్మశాలి క్లబ్ అధ్వర్యంలో దుస్స శివశంకర్ పుట్టిన రోజు వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాసాని చంద్ర ప్రకాష్ పద్మశాలి, కూరపాటి సుదర్శన్ పద్మశాలి, మంతెన రమేష్ పద్మశాలి, కందగట్ల రవి పద్మశాలి, వడిచెర్ల భాస్కర్ పద్మశాలి, బిట్ల రవీందర్ పద్మశాలి, దుస్స మాధవి పద్మశాలి, వలుపదాసు శ్యామ్ సుందర్ పద్మశాలి, గోనె శివకుమార్ పద్మశాలి, వడిచెర్ల దత్తు పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు సహకరించండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రెండు తెలుగు రాష్ట్రాలకే కాదు, యావత్ దేశానికి తెలిసిన ప్రజాకవి గద్దర్ విగ్రహాన్ని హనుమకొండలో నెలకొల్పడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ప్రొ. వెంకటనారాయణ కోరారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ నాయకులతో కలిసి కరపత్రం ఆవిష్కరించిన తర్వాత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి, రాష్ట్రం సాధించాక ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితం మొత్తం అంకితం చేసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన ఈ సందర్భంగా అన్నాడు. విగ్రహ కమిటీ అధ్యక్షుడు కోంద్ర నర్సింగరావు మాట్లాడుతూ గద్దర్ లేకుండా ఏ ప్రజా పోరాటం నడవలేదని గుర్తు చేశాడు. వరంగల్ జిల్లాతో గద్దర్ కు విడదీయరాని అనుబంధం ఉందని, ఆయన విగ్రహం నెలకొల్పడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. గద్దర్ విగ్రహ కమిటీ జనరల్ సెక్రటరీ డా.జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ పాటలు, మాటలతో యాభై ఏళ్ల పాటు సమాజ మార్పు కోసం పనిచేసిన వాగ్గేయకారుడు గద్దర్ అని, ఆయన విగ్రహం హనుమకొండకు గౌరవం తెస్తుందన్నారు. ఆగష్టు 6, 2024 నాడు విగ్రహాన్ని ఆవిష్కరించాలని సంకల్పించినట్టు కమిటీ సలహాదారు మన్నె బాబురావు, ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజాల గోవర్ధన్, చింతం ప్రవీణ్, కొమ్ములు బాబు, అంకేశ్వరపు రాంచందర్, గద్దర్ సాంబయ్య, కన్నాల రవి, మాదాసు సురేష్, ఎం.కృష్ణమూర్తి, ఎబ్బార్, చుంచు నరేష్ పాల్గొన్నారు.


## కోటగుళ్ల గణపేశ్వరుడికి పట్టు వస్త్రాలు



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గణపేశ్వర స్వామి వారికి గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిలి సూర్యమ్మ- రమేష్, చందర్ రెడ్డి- దీప్తి సాధన్ రెడ్డి దంపతులు రూ.30 వేలతో పట్టు వస్త్రాలను బహుకరించారు. ప్రతి ఏడు స్వామివారికి సంవత్సరానికి సరిపడా వస్త్రాలను బహుకరించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పట్టు వస్త్రాలను బహుకరించిన పింగిలి కుటుంబ సభ్యులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## తునికాకు ప్రూనింగ్ వెంటనే చేపట్టాలి

### సీపీఐ తుమ్మల వెంకట్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ములుగు :** తునికాకు ప్రూనింగ్ వెంటనే చేపట్టాలని జిల్లా కేంద్రంలో సీపీఎం బృందం తుమ్మల వెంకట్ రెడ్డి, బి.రెడ్డి సాంబశివ, రత్నం, రాజేందర్, గ్యానం వాసు, కొప్పుల రఘుపతి , కొర్ర రాజు గురువారం జిల్లా అటవీ క్షేత్ర అధికారి డీఎఫ్ఓ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలో తునికాకు సేకరణ గిరిజనులకు ఒక పంట లాంటిదని, అలాంటి సేకరణలో ఈరోజుకు మొత్తం యూనిట్ల అమ్ముడుపోక, ఆకు కోస్తారా కొయ్యరా అని గిరిజనులు ఆందోళన పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే యూనిట్ల అమ్ముడుపోయి ప్రూనింగ్ చేపట్టాలని అలా చేపడితేనే నాణ్యమైన ఆకు వస్తదని పేర్కొన్నారు. అన్ని యూనిట్లు అమ్ముడుపోకపోతే ప్రభుత్వమే తునికాకు సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తునికాకు బోనస్ 200 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రోజుకు తునికాకు కూలీలకు బోనస్ అందలేదన్నారు. ఫారెస్ట్ అధికారులు జోక్యం చేసుకొని కూలీలకు బోనస్ వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో తునికాకు కూలీలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పంకజ్ ద్వివేదికి ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల మరణించిన మాజీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పంకజ్ ద్వివేదికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఇతర అధికారులు బుధవారం నివాళులర్పించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పంకజ్ ద్వివేది చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ గా 1985-86లో పంకజ్ ద్వివేది పనిచేశారు. వీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 2012 సంవత్సరంలో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను అధికారులు, ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### బీజేపీ నేత టి.కృష్ణ ప్రసాద్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సార్ యూనివర్సిటీ కళాశాల వేదికగా జరుగుతున్న వేడుకలలో ముఖ్యఅతిథిగా బీజేపీ తెలంగాణ అధికార ప్రతినిధి టి.కృష్ణ ప్రసాద్ (రిటైర్డ్ డీజీపీ) పాల్గొన్నారు. ఎస్సార్ కళాశాలలో షీ కెన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. అనంతరం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది ఒక్క రోజు నిర్వహించేది కాదని, ప్రతిరోజు మహిళలని గౌరవించాలన్నారు. మహిళలు అన్నిరంగాలలో రాణించాలని సూచించారు.

## మహిళా హక్కులను కాలరాస్తున్న బీజేపీ

### పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** భారతదేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తవుతున్న మనువాద బ్రాహ్మణీయ భావజాలమే సామాజిక కట్టుబాట్ల రూపంలో ఇప్పటికీ దేశ ప్రజల సామాజిక, సాంస్కృతిక రంగాలను అజమాయిషీ చేస్తున్నదని, దీనిని సమీక్షించుకొని నిజమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం పోరాడాల్సిన కర్తవ్యం మన ముందు ఇంకా మిగిలే ఉందని ప్రగతి శీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ)జాతీయ కన్వీనర్ వి.సంధ్య అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ లో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు గుజ్జు క్రిష్ణవేణి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆమె ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. మహిళల హక్కుల్ని కాలరాస్తూ, రాజ్యాంగహక్కుల్ని ధ్వంసంచేస్తూ దేశ సంపదను అదానీ అంబానీలకు కట్టబెడుతున్న బీజేపీకి, వారికి ఊడిగం చేస్తున్న వైఎస్ఆర్సీపీ, తెలుగుదేశం, జనసేన, బీఆర్ఎస్ లాంటి పార్టీలను ఓడించాలని, ప్రగతిశీల మహిళా సంఘం మార్చి 8 సందర్భంగా పిలుపునిస్తోందని సంధ్య అన్నారు. ఈ సదస్సులో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కవిత, పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు అనూరాధ, భారతి, ఊకె పద్మ, చిన్నం లక్ష్మి, బయ్యా శారద, ఆగబోయిన నర్సక్కలు ప్రసంగించారు. అనంతరం వివేకానంద సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు బట్టు బిన్నమ్మ, శివ్వారపు శారద, కుంజ నర్సమ్మ, ధనసరి కుమారి, పొన్నం రమ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కల్లూరి పవన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 53వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎర్ర మహేందర్ ఆధ్వర్యంలో గురువారం జాగృతి నాయకుడు కల్లూరి పవన్ తో సహా యువకులు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, తోట పవన్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, నాయకులు కొడకండ్ల రాజేష్, చిరంజీవి, అరుణ్, వేల్పుల అనిల్, కాంజర్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం..

### స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**వరంగల్ వాయిస్, హన్మకొండ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముంద ఆరుగ్యారెంటీలు హామీలు చేస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. గురువారం హన్మకొండలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ హామీలు ఆచరణ సాధ్యం కాని హామీలని పేర్కొన్నారు. మోసాలకు పెట్టింది పేరు కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 29వేల ఉద్యోగులు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఈ నోటిఫికేషన్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించిందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రైతు ఆగమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం వద్ద రైతుల గురించి సరైన ప్రణాళిక లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలనపై, రాబోబే పరిస్థితులపై అవగాహన లేదన్నారు. అధికార పార్టీ కేసులకు భయపడి కొందరు తొందరపడి పార్టీ మారుతున్నారన్నారు. ఎన్నికలప్పుడు పార్టీలు మారడం సహజమేనన్నారు. కడియం శ్రీహరి ఎవరి గురించి టికెట్ అడగరని.. అందరితో తనను జత కట్టవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెగితే తప్పదు భారీ మూల్యం..

### తండాకు ఒక్క ట్రాన్స్ ఫార్మర్

### అధిక లోడ్‌తో షార్ట్ సర్క్యూట్

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పొరపాటున ఆ కరెంట్ తీగ తెగిందో భారీ ప్రాణ నష్టం వాటిల్లనుంది. రోడ్డు ఇవతల నుంచి అవతలి వైపునకు ఉన్న విద్యుత్ తీగ తెగి కింద పడితే దాన్ని గమనించక అలాగే ముందుకు కాలు మోపితే కాటికి వెళ్లాల్సిందే. ఇదే విషయాన్ని విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోని పరిస్థితి. మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ తీగ ప్రమాదకరంగా ఉంది. స్థానిక విద్యుత్ అధికారులకు తండా వాసులు ప్రమాదం పొంచి ఉందని తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ వయా కేసముద్రం, మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి. అయితే తండాకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్ కు మెయిన్ లైన్ మాత్రం రోడ్డు ఇవతల నుంచి అవతలి వైపునకు ఉంది. పొరపాటున విద్యుత్ తీగ తెగితే మాత్రం ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. గతంలో సైతం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని తెలిపిన కరెంట్ అధికారులు కన్నెత్తి చూడలేదు. ఇటీవల మండలంలోని రావూరు గ్రామ శివారు మోత్యా తండాలో కరెంట్ కాటుతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మండలంలోని పలు గిరిజన తండాల్లో నెలకొన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే 20ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన తండాకు ఒక ట్రాన్స్ ఫార్మర్ పై అధిక లోడ్ పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి అదనపు ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుతో పాటు తీగలను సైతం సరి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# పజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టి.స్వర్ణలత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా మొదటిసారిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డిని మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గ్రామాల వారీగా అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా నిలవాలన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా మసులుకొని ప్రజల అభిమానం చూరగొనాలన్నారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులు తాను ఎస్ డీఎఫ్ ద్వారా ఇచ్చేందుకు వస్తానని తెలిపారు. అందుకు అంచనాలు వేసి తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం పేదలకు వరమని రాబోయే రోజులలో పెళ్లయిన వెంటనే లక్ష 116 రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని 69 మంది లబ్ధిదారులకు 69 లక్షల 8 వేల 4 రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు చెక్కులను ఇవ్వడం జరుగుతుందని, వెంట వెంటనే ఆర్డీవోలు తహసీల్దార్లు అందించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇకనుంచి గతంలో లాగా లబ్ధిదారులు నెలల తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా పెళ్లయిన వెంటనే అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. పెళ్లికి ముందే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని, అందుకు అధికారులు సహకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు చెల్లించండి

### యూనియన్ జిల్లా నేత జయప్రకాశ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల 4నాలుగు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిూస్ యూనియన్ ఐఎన్ టీయూసీ జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలుగా జీతాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని, అప్పులు చేసుకొని విధులకు హాజరవుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో తెలంగాణ రాష్ట్రం లో 17,384 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. గత నాలుగు నెలలుగా జీతాలు లేక పేద, మధ్యతరగతి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయకపోవడం వల్లనే వీరి జీతాలు ఆగిపోయాయని ఆయన తెలిపారు. నేషనల్ హెల్త్ స్కీమ్ క్రింద కాంట్రాక్టు, పద్ధతిన మెడికల్ ఆఫీసర్స్ 685, ఏఎన్ఎంలు 1182, డీఈఓలు 637, నర్స్ ప్రాక్టీస్ నర్ మిడ్ వైవ్స్ 322, ఆయుష్ ఫార్మసిస్ట్ 268, సెకండ్ ఏఎన్ఎంలు 4000, ఆయూష్ సపోర్ట్ స్టాఫ్ 325, స్టాఫ్ నర్సెస్ 2708, అడ్మినిస్ట్రేటర్ స్టాఫ్ 394, ఫైనాన్స్ 94, సపోర్ట్ స్టాఫ్ 1418, పారా మెడికల్ 749, లాబ్ టెక్నీషియన్ 585, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ 315, ఎంఎల్ హెచ్ పీ అండ్ సీహెచ్ఓ 2953, స్పెషలిస్ట్ 300, ఫార్మసిస్ట్ 111వివిధ విభాగాలలో 17384మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహులు స్పందించి పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

# బీసీ సంక్షేమ హాస్టళ్లలో అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

## వామపక్ష విద్యార్థి సంఘాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టళ్లు అవినీతిలో కూరుకుపోయాయని, వార్డెన్ల ఆకృత్యాలు తారాస్థాయికి చేరిందని, వెంటనే విచారణ జరపాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఉదయం కలెక్టరేట్ ఆఫీస్ లో బీసీ సంక్షేమ శాఖ అధికారి రాంరెడ్డిని కలిసి విద్యార్థి సంఘాలు వినతి పత్రం అందజేశారు. పీడీఎస్ యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మొగలి వెంకటరెడ్డి, (యూఎస్ఎఫ్ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్, (పీడీఎస్ యూ)జిల్లా కార్యదర్శి బొక్కల నరసింహారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ లు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్న బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆహార నాణ్యత లోపించిందని, విద్యార్థుల సంఖ్యను అధికంగా చూపించి అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పోస్టుమెట్రిక్, ప్రిమెట్రిక్ బీసీ సంక్షేమ హాస్టల్లో హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా, హాస్టల్లో రికార్డ్ సరిగా మెయిన్ టెన్ చేయడం లేదన్నారు. వసతి గృహంలో బియ్యం, కూరగాయలు, గ్రాసరి, ఆదివారం చికెన్ అన్నింటిలో విద్యార్థుల సంఖ్య కంటే అదనపు సంఖ్యను రిజిస్టర్ లో మాన్యువల్ గా రాసుకుంటూ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. గతంలో బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు బయోమెట్రిక్ ఉండేదని కరోనా కాలంలో దాని సాకుతో బయోమెట్రిక్ ను తీసివేశారని, దీంతో పాటు గతంలో ఉదయం పూట ప్రార్థన సమయంలో విద్యార్థుల సంఖ్యను ఫోటో రూపంలో పైఅధికారులకు సమాచారాన్ని చేరేవేసేవారన్నారు. ఇప్పుడు అది కూడా లేకపోవడంతో యథేచ్ఛగా మూడు పువ్వులు ఆరు కాయలు ఉన్న చందంగా విద్యార్థుల సంఖ్య తక్కువ ఎక్కువ సంబంధం లేకుండా ఈరోజు ఉన్న విద్యార్థుల కంటే బార్డర్ రిజిస్టర్ లో ఎక్కువ సంఖ్యను నమోదు చేస్తూ తద్వారా ఆరోజు మిగులు బియ్యం కూరగాయలు ఇతర కిరాణం, సామాగ్రిఉప్పులు, పప్పులు అన్నిటిపై పెద్ద స్కాం హాస్టల్ లో నడుస్తున్నదని ఆరోపించారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా సమగ్ర న్యాయవిచారణ చేసి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులను సస్పెండ్ చేసి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో (పీడీఎస్ యూ) రంజిత్, (ఏఐఎస్ఎఫ్) వేల్పుల చరణ్, (యుఎస్ఎఫ్ఐ)జిల్లా నాయకులు బాలగోని రాకేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.


# నిధులు మంజూరు చేయాలి

## ప్రణవ్‌ను కలిసిన పద్మశాలి కులస్తులు



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** కమలాపూర్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబును సింగపూర్ లో ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కమలాపూర్‌లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉండబడిన పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయించవలసిందిగా కోరారు. కమలాపూర్ పట్టణంలో 4వేల పైచిలుకు జనాభా గలిగిన పద్మశాలి కమ్యూనిటీ కోసం తప్పకుండా నిధులు మంజూరి చేయిస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్ కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొప్ప శివశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య, ఎంపీటీసీ మెండు రాధికా రమేష్, మిట్టపల్లి ప్రభాకర్, తుమ్మ శోభన్ బాబు, వావిలాల మురళి, వెల్ది రాఘవులు, కూచన దుర్గాప్రసాద్, తౌటం సుధాకర్ తౌటం ఓంప్రకాష్, గంగుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# రంగు రఘుపతి నేతకు అవార్డు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 4న విశాఖపట్నం జిల్లాలో శ్రీ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఉత్తరాంధ్ర 4 జిల్లాలకు కేంద్రంగా వైజాగ్ లోఐడల్ గంధర్వ-ఏపీ 2014 లోగో ప్రారంభోత్సవ జరిగింది. ఈ సందర్భంగా ఘంటసాల స్మారక పీఠం వ్యవస్థాపకుడు, ఘంటసాల స్వర సామ్రాట్ డాక్టర్ శరత్ చంద్ర పిలుపు మేరకు కాకతీయ మ్యూజికల్ క్లబ్ వ్యవస్థాపకుడు రంగు రఘుపతి నేత, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్చి 4న విశాఖపట్నంలో జరిగిన ఐడల్ గంధర్వ సూపర్ సింగర్స్ సెలక్షన్ లో దాదాపు 20 మంది గాయని గాయకులకు కాకతీయ మ్యూజికల్ క్లబ్ ద్వారా పాల్గొనేలా చేశారు. ఇందుకు గాను సినీ హీరో సుమన్, శివా రెడ్డి చేతుల మీదుగా రంగు రఘుపతి నేత ఉత్తమ సేవా పురస్కారం అవార్డు అందుకున్నారు. ఈ మహత్తర కార్యానికి సహకరించిన ప్రొ. వి.తిరుపతయ్య, బి. శ్రీమన్నారాయణ, నల్ల లక్ష్మినారాయణ, అడ్వకేట్ వి.రవికుమార్, లయన్ గుజ్జారి రమేష్ బాబు, కాకతీయ మ్యూజికల్ క్లబ్ కార్యవర్గం సభ్యులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# 'అంతర్లీనం' కవితా సంపుటి ఆవిష్కరణ

## రచయిత్రి శైలజను సన్మానించిన ఎమ్మెల్యే దొంతి



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) కి కాలేజ్ డెవలప్ మెంట్ కోసం రూ.30 లక్షల నిధులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మంజూరు చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ప్రిన్సిపాల్ నవీన్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎమ్మెల్యేను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల రాజనీతి శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ మామిడాల శైలజ రచించిన "అంతర్లీనం" కవితా సంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఆధ్యాపక వృత్తితో పాటు రచనా రంగంలో రాణిస్తున్న శైలజను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మల్లం నవీన్ తో పాటు అధ్యాపక సిబ్బంది శ్రీనాథ్, విష్ణు, సత్యనారాయణ, శివనాగ శీను, బి రమేష్, త్యాగరాజు, సుమతి , ప్రసూన, స్వరూప రాణి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మోడెం ఉమేష్ గౌడ్



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** రేగొండ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మోడెం ఉమేష్ గౌడ్ మరికొంత మంది ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, కుల సంఘ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో రేగొండ ఎంపీటీసి మైస సుమలత -భిక్షపతి, దమ్మన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస్ రావు, పోచంపల్లి గ్రామ ఎంపీటీసి కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, రేగొండ మండల గౌడ సంఘం నాయకులు మాడగాని శంకర్, గండి శంకర్ లతో పాటు మరో 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాగా, వారందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికల కార్యక్రమంలో పలువురు ఉమ్మడి రేగొండ మండల నాయకులు ఉన్నారు.

# హక్కులతోనే మహిళా సమానత్వం, సాధికారత

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ-చైర్మన్, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి అధ్యక్షతన కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా న్యాయమూర్తులకు, కోర్టు మహిళా ఉద్యోగినులకు గురువారం ఆటలపోటీలు నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం. కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు "అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత, సామాజిక మార్పుపై అవగాహనతో పాటు వీటి సాధన కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజు. అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పలు సామాజిక సంస్థలు వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గురించి వివరించి, వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలపై వేధింపులు, మహిళలకు సమాన హక్కులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. మహిళా న్యాయమూర్తులకు, ఉద్యోగినులకు ప్రధాన న్యాయమూర్తులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, అభినందనలు తెలియజేశారు.చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, షటిల్, మ్యూజికల్ చైర్, వ్యాస రచన తదితర పోటీలను నిర్వహించగా పోటీలలో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మహిళా న్యాయమూర్తులు మనీషా శ్రవణ్ ఉన్నమ్, బి.అపర్ణా దేవి, వై.సత్యేంద్ర, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్, ఇతర న్యాయమూర్తులు కోర్టు మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపురంలో గురువారం స్వయం పాలన దినోత్సవం- సెల్ఫ్ గవర్నమెంట్ డే ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీయడంలో భాగంగా విద్యార్థులకు పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం అనగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను తీసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలవద్ది రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేడు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనం శ్రీవాణి, రవి, అక్తర్ బేగం, విద్యార్థులు శ్రీహర్షిణి పాఠశాల హెడ్మాస్టర్ గా వ్యవహరించారు. రీమా యాస్మిన్, యశ్వ, జాయ్ సీ, వైశాలి, నిష్కృత, భార్గవ్, యశ్వంత్, విజయ్ కుమార్, విశ్వక్సేన్, అక్షయ, లక్ష్మి వేదిక, సిద్ధార్థ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

వరంగల్ వాయిస్ సినిమా
గురువారం 07, మార్చి 2024


# దేవర నుంచి జాన్వీ పోస్టర్ విడుదల



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం నటిస్తోన్న భారీ ప్రాజెక్ట్ 'దేవర'. ఈ సినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కాబోతున్నట్లుగా ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. బుధవారం జాన్వీ కపూర్ బర్త్‌డే స్పెషల్‌గా ఈ సినిమా నుండి ఆమె న్యూ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'దేవర' సినిమాలో జాన్వీ కపూర్ పేరు 'తంగం'. ఆమె పేరుతో పాటు నిండైన చీరు కట్టులో ఉన్న ఆమె లుక్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్యూటీఫుల్ బ్యూటీ అంటూ అందరూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దసరా స్పెషల్‌గా 'దేవర పార్ట్ 1' చిత్రం అక్టోబర్ 10న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఇప్పుడు జాన్వీ పోస్టర్‌తో మరోసారి 'దేవర' టాప్‌లో ట్రెండ్ అవుతోంది.



## ధూంధాం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలలో నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి దర్శకుడు సాయి కిశోర్ మచ్చ. గోపీ మోహన్ స్టోరీ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమాను.. ఈ సమ్మర్‌కు రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మూవీ టీమ్ చిత్ర ఆన్ లొకేషన్‌లో రిలీజ్ చేశారు. ఈ 'ధూం ధాం' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే.. పెళ్లి బారాత్‌లో హీరోహీరోయిన్లు హ్యాపీగా డ్యాన్స్ చేస్తున్న స్టిల్‌ను ఫస్ట్ లుక్ పోస్టర్‌గా మేకర్స్ విడుదల చేశారు. కలర్ ఫుల్‌గా ఉన్న ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు.

## ఆ ఒక్కటీ అడక్కు..





అల్లరి నరేష్ నటిస్తోన్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. మార్చి 22న విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్ర మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ ప్రారంభించారు. లీడ్ పెయిర్– అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లాపై చిత్రీకరించిన ఫస్ట్ సింగిల్ 'ఓహ్ మేడమ్' ను మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ థమన్ లాంచ్ చేశారు. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయడంలో స్పెషలిస్ట్ అయిన గోపీ సుందర్ ఈ ఎనర్జిటిక్ మెలోడీకి స్వరాలు సమకూర్చగా.. లిరిసిస్ట్ భాస్కరభట్ల కథానాయకుడిలోని భావాలను అద్భుతంగా వ్యక్తం చేశారు. అనురాగ్ కులకర్ణి తన ప్లజెంట్ వోకల్స్‌తో మ్యాజిక్ చేశాడు. మొత్తంగా, ఈ పాట ఇన్స్టంట్‌గా కనెక్ట్ అవుతుంది. అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా ( జోడి తెరపై ఫ్రెష్‌గా కనిపించింది. అల్లరి నరేష్ ఆమెతో ఫ్లర్ట్ చేస్తుండగా, ఆమె అతని కంపెనీని ఆనందిస్తుంది. ప్రస్తుతం ఈ పాట టాప్‌లో ట్రెండ్ అవుతోంది. వెన్నెల కిషోర్, జామీ లీవర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ వంటివారు ఇతర పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రానికి అబ్బూరి రవి రైటర్, సూర్య డీవోపీగా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా, ఈ చిత్రాన్ని 22 మార్చి న ప్రేక్షకుల ముందుకు గ్రాండ్‌గా తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

మానసిక, శారీరక రుగ్మతలను డాక్టర్ గా నయం చేయడమే కాదు, తెలంగాణ ప్రాంతంలో వెనుకబాటు తనానికి ఏకైక పరిష్కారం ప్రత్యేక రాష్ట ఏర్పాటే అని నమ్మి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన తెగించి పోరాడారు. ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమంలో క్రీయాశీలకంగా వ్యవహరించారు. ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్షైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కీలకంగా పనిచేశారు. రెండు సార్లు పార్లమెంట్ బరిలో నిలిచి పోరాడిన ఆయన ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు.

# పార్లమెంట్ బరిలో సై..

# డాక్టర్ రామగల్ల పరమేశ్వర్



## ఎంపీగా నిలిచేందుకు సమాయత్తం

## రెండు సార్లు లోక్‌సభకు పోటీ..

## కాంగ్రెస్ టికెట్ ఇస్తే గెలుస్తాననే ధీమా

## సింపతీ కలిసి వచ్చే అవకాశం..

వైద్యుడిగా పేద ప్రజలకు సేవ చేసిన రామగల్ల రాజకీయంగా ప్రాతినిధ్యం వహించి నిరుపేదలకు మరింత సేవ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గతంలో రెండు సార్లు ఎంపీ బరిలో నిలిచి పోరాడి ఓడారు. అయితే ఆ సింపతీ ఈ సారి ఎన్నికల్లో తనకు కలిసి వస్తుందనే ఆశాభావంతో డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ఉన్నారు. అందుకే ఈసారి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే గెలిచి తీరుతాననే ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా వరంగల్ పార్లమెంట్ స్థానంలో రాగమల్లను నిలిపేందుకు ఆలోచనలు చేస్తోంది.

### రాజకీయ రంగ ప్రవేశం..

ఉస్మానియాలో ఎంబీబీఎస్ చదివిన డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సుపరిచితమే. 1985లో క్రియాశీల రాజకీయాలలో ప్రవేశించారు. 1987 చేర్యాల మండల పరిషత్ అధ్యకుడిగా (ఎంపీపీ) ఎన్నికై ప్రజలకు సేవలందించారు. 1987 నుంచి 1992 వరకు జిల్లా ప్రజాపరిషత్ చీఫ్ విప్ గా ఉన్నారు. 1996 నుంచి 2001 వరకు రెండోసారి చేర్యాల మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు. వరంగల్ జిల్లా డీఆర్డీఏ గవర్నింగ్ బాడీ మెంబర్ గా కొనసాగారు. వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గా సేవలందించారు. తెలుగుదేశం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేశారు. రెండు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ చేర్యాల మండల పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. తెలుగుదేశం పార్టీ చేర్యాల నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా రెండు పర్యాయాలు ఉన్నారు. అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ వక్తగా అవార్డు అందుకున్నారు. టీడీపీ సంస్థాగత ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ జిల్లాల సమన్వయ కర్తగా, ఇంచార్జిగా పనిచేశారు.

### రెండు సార్లు ఎంపీగా పోటీ..

2009 జనరల్ ఎలక్షన్స్ లో వరంగల్ పార్లమెంట్ (ఎస్సీ) టీఆర్ఎస్ అభ్యర్థిగా (మహాకూటమి టీడీపీ, సీపీఐ, సీపీఎం) తరుపున రామగల్ల పరమేశ్వర్ పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో 2,71,907 ఓట్లు సాధించి( 26.39% ఓట్ల శాతం) రెండో స్థానంలో నిలిచారు. అనంతరం 2014 సాధారణ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ (ఎస్సీ) స్థానానికి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచి 1,87139 ఓట్లు,( 15.93 ఓటు శాతం) సాధించారు.

### కాంగ్రెస్ పార్టీతో అనుబంధం..

2020 నుంచి కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సభ్యుడిగా ఉంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ, ఏకపక్ష విధానాలతో పాటు అవినీతి మయమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా రామగల్ల పరమేశ్వర్ పోరాటం చేశారు. 2021 నుంచి అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని అఖిలపక్షం (జేఏసీ)-చైర్మన్ గా భాద్యతలు తీసుకొని జనగామ నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రామగల్ల పరమేశ్వర్ అనేక చేశారు. 2023 టీపీసీసీ అధ్యక్షుడి హెుదాలో ఉన్న ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలోరామగల్ల పరమేశ్వర్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులతో కలిసి పనిచేశారు.

### తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర..

ప్రజా వైద్యుడిగా సుపరిచితుడైన రామగల్ల పరమేశ్వర్ 2002లో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పదవి చేపట్టి 2004 వరకు కొనసాగారు. 2004లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికై 2010 వరకు పనిచేశారు. 2010లో టీఆర్ఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమించబడ్డారు. 2010 నుంచి 2014 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన అన్ని ఉద్యమ కార్యక్రమాలు , పార్టీ కార్యక్రమాలను 14 సంవత్సరాల పాటు వివిధ జిల్లాల్లో ఇంఛార్జిగా ఉండి విజయవంతం చేశారు. వరంగల్, మెదక్, కరీంనగర్, నల్గొండ జిల్లాలో కీలక బాధ్యతల నిర్వహించారు. 2002 నుంచి 2004 వరకు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ (ఎస్సీ) సెగ్మెంట్ లో గ్రామ, గ్రామాన విస్తృతంగా పర్యటించి ఉద్యమ, పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 2004-06 వరకు గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశారు. 2006 నుంచి 2009 వరకు మెదక్ జిల్లా ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్సీ), కరీంనగర్ జిల్లా చొప్పదండి అసెంబ్లీ (ఎస్సీ) నియోజకవర్గాల్లో ప్రపోజ్ డ్ క్యాండిటేడ్ గా పూర్తి స్థాయిలో ఇంచార్జి బాధ్యతలు నిర్వహించారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో మహాకూటమి (టీడీపీ, సీపీఎం, సీపీఐ, టీఆర్ఎస్) అభ్యర్థిగా టీఆర్ఎస్ నుంచి పోటీ చేశారు. 2009 నుంచి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉద్యమ బలోపేతం, పార్టీ నిర్మాణ కార్యక్రమాలతో పాటు ప్రొ. కోదండరామిరెడ్డి నేతృత్వంలోని జేఏసీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. 2014లో బీజేపీ అభ్యర్థిగా వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు.

### సామాజిక కార్యక్రమాలు..

ఉమ్మడి వరంగల్ జిల్లా చేర్యాల తాలూకా దళిత విద్యావంతుల వేదిక అధ్యక్షుడిగా డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ 10 ఏళ్ల పాటు దళిత సమాజాన్ని చైతన్య పరిచారు. కొన్నాళ్లు చేర్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా చేశారు. వరంగల్ జిల్లా అంబేద్కర్ సంఘాల సలహాదారుడిగా పదేళ్లు పనిచేసి తన సలహాలు, సూచనలు అందించారు. వరంగల్ జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించారు. సుదీర్ఘ కాలం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో వరంగల్ జిల్లాలో ప్రత్యక్ష్యంగా పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని మోజారిటీ దళిత సంఘాలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండటం రామగల్లకు కలిసి వచ్చే అంశం.

















- గడ్డం కేశవమూర్తి

### పేద ప్రజలకు సేవ చేయడమే ఆకాంక్ష..

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మదర్ ఆఫ్ తెలంగాణ సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి కృతజత పూర్వకంగా జీవితకాలం పనిచేయడంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల దగ్గరకు తీసుకొని వెళ్లి క్షేత్ర స్థాయిలో ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రామగల్ల పరమేశ్వర్ పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వం మరో పదేళ్ల పాటు సుపరిపాలన అందిస్తుందని, క్షేత్రస్థాయిలో, తన పరిధిలో శక్తి వంచన లేకుండా ప్రచారం చేస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో దళితులను ఏ కాలంలోనైనా, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా అక్కున చేర్చుకొని ఆత్మవిశ్వాసం నింపి బతుకు భరోసా కలిగించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే అని క్షేత్రస్థాయిలో దళిత జాతికి చాటి చెప్పడమే ఆకాంక్షగా డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పనిచేస్తున్నారు.



# ఆనతినీయరా.. హరా..

ఎక్కడ చూసినా శివాలయాలన్నీ సర్వాంగ సుందరంగా వెలిగిపోతున్నాయి. భక్తులు శివరాత్రి వేడకులకు సిద్ధమయ్యారు. ప్రతి యేట మాఘ బహుళ చతుర్దశి నాడు శివరాత్రి వస్తుంది. ఈ రోజు మహాదేవుడు లింగ రూపంలో ఆవిర్భవించాడు కనుక ఈరోజు మహా శివరాత్రి అని శివపురాణంలో చెప్పడం జరిగినది.. ఇదే కాకుండా శివరాత్రి గురించి అనేక కథనాలు ఉన్నాయి. శ్రీ మహాభాగవతంలో క్షీరసాగర మథనంలో ఉద్భవించిన హాలాహలం అనే విషం (గరళం)ను శివుడు భక్షించి లోకాలను కాపాడినాడనీ, కాని ఆ గరళం యొక్క ప్రభావం వలన శివుని గొంతు కమిలిపాయి నీలి రంగులోకి మారిపోయిందని, ఆ రోజునుండి శివుడు నీలకంటుడు అయినాడనీ లోకాలను కాపాడిన మహా శివునికి శాంతి కలుగుటకు ఆ రాత్రి అంతా శివ నామ స్మరణ, జప తపాదులు, ఈ రోజు చేసే శివ పూజ, ఆలయ దర్శనం, అభిషేకం, జపం, ఉపవాసం, జాగరణ అత్యంత ఫలితాన్ని ఇచ్చి మహా శివుని అనుగ్రహం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

తెలంగాణలో పలు శైవక్షేత్రాలు శివరాత్రి వేడుకలకు సిద్ధమయ్యాయి. శివరాత్రి వేడకులకును పురస్కరించుకొని పలు ఆలయాలలో జాతరలు, శివునికి కళ్యాణ వేడుకలు, రుద్రాభిషేకాలు నిర్వహించేందుకు పలు శైవాలయాలను సిద్ధమయ్యాయి. - వరంగల్ వాయిస్, స్పెషల్ ఫోకస్



## కొమురవెల్లిలో..

కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి నాడు ఆలయం తరపున నిర్వహించే 'పెద్దపట్నం' ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ వైవిధ్య పూజా కార్యక్రమం తెలంగాణకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.దీనికోసం భారీగా భక్తులు తరలిరానున్నారు. పట్నం' అంటే స్వామికి కల్యాణం చేయడం. హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లికి ముందు 'పోలు' (బియ్యంతో పోయడం) కార్యక్రమాన్ని కొమురవెల్లిలో వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహిస్తారు. ఆలయం వద్ద 'పట్నం' వేయడమంటే స్వామికి కల్యాణం చేసినట్లుగా భక్తులు భావిస్తారు. శివరాత్రి నాటి అర్ధరాత్రి పంచవర్ణాలతో పెద్దపట్నం వేస్తారు. దాదాపు 50 గజాల వైశాల్యంతో వేసే ఈ ముగ్గును వివిధ ఆకారాలతో 42 వరుసలతో వేస్తారు. 3 గంటల పాటు 20 మంది ఒగ్గు పూజారులు, కళాకారులు దీనికోసం శ్రమిస్తారు. క్వింటాళ్ల కొద్దీ పసుపు, కుంకుమ, తంగేడు ఆకులతో తయారైన చూర్ణం, బియ్యపు పిండిని వినియోగిస్తారు. పట్నం వేయడం పూర్తయ్యాక ఆలయ అర్చకులు స్వామి ఉత్సవ విగ్రహాలను వూరేగింపుగా తీసుకొచ్చి పెద్దపట్నం వద్ద నిలిపి, పూజలు నిర్వహిస్తారు. అక్కడే స్వామి కల్యాణం నిర్వహిస్తారు. గతంలో ఆలయం ముందు గంగరేణి చెట్టు వద్ద పట్నం వేసేవారు. రెండేళ్లుగా తోటబావి వద్ద నిర్మించిన కల్యాణ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందంగా, అకర్షణీయంగా పంచ రంగుల చూర్ణం (పొడి)తో ముగ్గు (పట్నం) పరుస్తారు. మొదట ఉత్సవ విగ్రహాలతో అర్చకులు పెద్దపట్నం దాటుతారు. ఆ సమయంలో పసుపు పులుముకున్న పరిసరాలన్నీ శుభమస్తు అని దీవించినట్లుగా బంగారువర్ణాన్ని అద్దుకుంటాయి.

## వేయిస్తంభాల గుడిలో..

కాకతీయుల కళావైభవానికి, భక్తి పారవశ్యానికి నిలయం హన్మకొండ వేయి స్తంభాల దేవాలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడ శివరాత్రి ఉత్సవ వేడుకల ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. భక్తి భావంతో పాటు ఆలయంలో శిల్పకల ఉట్టిపడుతుంది. వేయి స్తంభాల దేవాలయాన్ని త్రికుటాలయంగా పిలుస్తారు. వేయి స్ధంబాల పేరుతో నిర్మితమైన ఆలయ వైభవం నేటికి కొనసాగుతుంది. ఈ దేవాలయంలో శివలింగాన్ని రుద్రేశ్వర స్వామిగా కొలుస్తారు. అంతేకాదు వేయిస్ధంభాల దేవాలయానికి మరో విశిష్టత ఉంది. శివరాత్రికి ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. వేలాదిగా భక్తులు స్వామి వారిని అభిషేకిస్తారు. దీంతో ఇక్కడ శివునితోపాటు



విష్టుమూర్తి, సూర్య భగవానుడు కొలువుదీరాడు. 850 ఏళ్ల ఘనచరిత కలిగి దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందీ ఆలయం. క్రీ.శ. 1163లో కాకతీయుల రాజు రుద్రదేవుడి హయాంలో వేయిస్తంభాల ఆలయాన్ని నిర్మించారు. వేయి స్తంభాలతో ఆలయంతో పాటు ఆలయానికి ఎదురుగా కళ్యాణ మండపాన్ని అత్యంత సుందరనీగా తీర్చిదిద్దారు. కాకతీయులు శివభక్తులు కావడంతో వేయిస్తంభాల దేవాలయంలో భారీ ఆకారంలో ఉన్న శివలింగాన్ని ప్రతిష్టించారు. శైవ క్షేత్రాల్లో సాధారణంగా శివునికి, శివలింగానికి ఎదురగా నందీశ్వరుడు ఉంటారు. కానీ వేయిస్తంభాల దేవాలయంలో బిన్నంగా సూర్యభగవానుడు కొలువై ఉంటారు. ఈ ఆలయం మరో విశిష్టతను కల్గిఉంది. హరిహర వేదాలు రాకుండా ఆలయానికి త్రికూటాలయంగా నామకరణం చేసి శివునికి ఎడమై వైపున విష్టుమూర్తిని, ఎదురుగా సూర్యభగవానున్ని ప్రతిష్టించారు. విష్టుమూర్తి కి నిత్యకళ్యాణం మచ్చతోరణం అన్నట్లు నిత్యపూజలు జరుగుతాయి కాబట్టి విష్టుమూర్తికి ఎదురుగా నందీశ్వరుడి విగ్రహం విగ్రహం వెనకాల కళ్యాణమండపం నిర్మించారు. ఇక్కడ శివునితోపాటు విష్టుమూర్తి, సూర్యభగవానుడు నిత్య పూజులు అందుకోనేవారు. ఆలయంలోని శివలింగంపై ఉదయం 5 గంటల 30 నిమిషాలు 6 గంటల మధ్యంలో సూర్యకిరణాలు నేరుగా పడతుంటాయి.



## ఏడుపాయలలో..

### ఘనంగా వనదుర్గామాత జాతర..

మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగతాయి. శివరాత్రిని పురస్కరించుకుని ఇక్కడ పెద్దఎత్తున జాతర జరగనుంది. ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలలో జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. మూడు రోజులపాటు పెద్దఎత్తున జరిగే ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది. ఏడుపాయలలోని ఆలయం ఏడాది పొడుగునా నిత్యం దీపధూప నైవేద్యాలతో అలరారుతోంది. మంజీరా ఏడుపాయల్లో ఓ పాయ ఒడ్డున రాతిగుహలో వనదుర్గామాత కొలువై ఉంది. నల్లసరపు రాతితో చెక్కి, కొట్టొచ్చినట్టుండే అమ్మ రూపం ఆకట్టుకుంటుంది. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో మొత్తం పది చోట్ల జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు.మహాశివరాత్రి మరుసటి రోజు సంప్రదాయం ప్రకారం వందకుపైగా ఎద్దుల బండ్లు, గుమ్మటాల బండ్లను జాతర ప్రాంగణంలో వూరేగిస్తారు. ఈ బండ్ల వూరేగింపు రసరమ్యంగా సాగుతుంది. మూడో రోజు రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాష్ట్ర ఉత్సవం కావడం, లక్షలాదిగా భక్తులు తరలిరానుండడాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. గలగలపారే మంజీరా నదీ పాయల్లో పుణ్యస్నానాలు చేసి, కోరిన కోర్కెలు తీర్చే శక్తిగా కీర్తించే వనదుర్గామాతను దర్శించుకుని తరిస్తారు. దుర్గామాత ఆలయం ముందు జల్లు స్నానాలకోసం ఏర్పాటు చేసిన పైపులకు మరమ్మతులు చేయించి నీటి సరఫరా కోసం మోటార్లు బిగించారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడాన్ని దృష్టిలో ఉంచుకుని జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసారు. లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ప్రాంగణంలో పరిశుభ్రత నెలకొల్పేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏడుపాయలకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ తెలిపింది. మహిళలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలికంగా షెడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు క్యూలైన్లలో తాగు నీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సికింద్రాబాద్, నారాయణఖేడ్, జహీరాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## వేములవాడలో ..



వేములవాడలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన లడ్డూలు సిద్ధం చేసి ఉంచుతామని, ఇవో పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు.



# పారదర్శకంగా పనిచేద్దాం..

## ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ వాయిస్, క్రైం :** త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులకు ఒకరోజు ఎన్నికల శిక్షణా తరగతులను నిర్వహించారు. డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గోన్న ఈ శిక్షణా తరగతుల్లో ఎన్నికల నోటిఫికేషన్ నుంచి ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత పోలీస్ అధికారులు నిర్వహించాల్సిన విధులు, పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు.

### సాయుధ బలగాలతో సీపీ..

పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించెందుకు రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న కేంద్ర 58 వ సీఆర్ పీఎఫ్ బలగాలతో సీపీ అంబర్ కిషోర్ ఝూ చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ కేంద్ర బలగాలకు పలు సూచలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణతో పాటు శాంతి భద్రతలను రక్షిస్తూ ఇతర విభాగాలకు చెందిన అధికారులతో సమన్వయంతో పని చేయాలనీ పోలీస్ కమిషనర్ కేంద్ర బలగాలకు సూచించారు. ఈ కార్యక్రమం రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ నరేష్ తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శివరాత్రి వేడుకలకు సిద్ధం

## గత వేడుకలకంటే రెట్టింపు వైభవంగా జరుపుతాం

## ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇండస్ వీహెచ్ పీ జిల్లా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి తెలిపారు. గురువారం సభా స్థలిని వారు పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై ఆరా తీశారు. గత వేడుకలకంటే రెట్టింపు వైభవంగా ఉత్సవాలను జరుపనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం హయగ్రీవా చారి గ్రౌండ్స్ లో సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభం కానున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం వేడుకలు తెల్లవారు జామున 4 గంటల వరకు నిర్విరామంగా సాగనున్నట్లు తెలిపారు. రాత్రి 6.30 గంటలకు శివ పార్వతీ కళ్యాణంతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బ్రహ్మ శ్రీ డాక్టర్ ఎల్ వీ గంగాధర శాస్త్రి, రాధామ నోహర్ ప్రవచనాలు ఉంటాయన్నారు. వందేమాతరం శ్రీనివాస్, చరణ్ అర్జున్, సత్యభామ, సాకేత్, లక్ష్మి, అనితల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటాయన్నారు. అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో సపత హారతి, పేరని శివ తాండవం ఉంటుందన్నారు. ప్రతీ ఏడూ ఓరుగల్లుకు పూర్వ వైభవం కోసం కృషి చేస్తున్న విశిష్ఠ వ్యక్తుల సన్మానం కోసమై ఎనిమిది మందికి "కాకతీయ పురస్కారం" అందజేయడం జరుగుతుందని, మన ఓరుగల్లుకే ఒక మణిహారం అయిన ఈ ఇండస్ ఫౌండేషన్ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. యువత, భక్తులు, మహిళలు అందరూ పాల్గొనాలని, 50 వేలకు సరిపడా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతీ ఏడూ మాదిరిగానే పోలీస్ శాఖ, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది, సామాన్య ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లు రవి నాయక్, రాములు, కార్యక్రమ ఇన్చార్జి అభిషేక్, సుకాంత్, దీపక్, భూపతి రాజు, మహేష్, మంద సురేష్, అమ్రిష్, నరేందర్, దేవయ్య, కుచన క్రాంతి, ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మౌఖిక ఆదేశం మేరకు రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గురువారం గొర్లవీడు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఓటర్ సంకల్ప పత్రం అందజేసి ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థి నాయకుని కొరకు ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికలలో ఆరుగురు విద్యార్థులు అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీ చేయడం జరిగింది. ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు వారు పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటామని, పాఠశాలకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ ఓటింగ్, పోలింగ్ విధానంలో ఈరోజు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనిత వారు మొదటగా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అబ్జర్వర్ గా ఎ.జయప్రకాష్, పీఆర్ ఓగా కె.దేవదాసు, కౌంటింగ్ సూపర్వైజర్లుగా ఎం.నవనీత్, కే. వంశీ, బి.వెంకటేశ్వర్లు, కౌంటింగ్ సిబ్బందిగా కె.వాసుదేవ్, జి.సుధాకర్, అరుణ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.






# శివరాత్రి సందర్భంగా..
# నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పేరిట గురువారం ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం మహా శివరత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో శివలింగ దర్శనం, అభిషేక పూజలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 7వ తేదీ అర్ధరాత్రి నుంచి 9వ తేదీ ఉదయం 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు పెట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ములుగు, పరకాల వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు పెద్దమ్మగడ్డ, కేయూసీ క్రాస్, సీపీఓ, అంబేద్కర్ జంక్షన్ ల మీదుగా హన్మకొండ బస్ స్టేషన్ కు చేరుకుంటాయన్నారు. హనుమకొండ బస్ స్టాండ్ నుంచి ములుగు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు ఏసియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్, సీపీఓ జంక్షన్, కేయూసీ క్రాస్ మీదుగా వెళ్లనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. హన్మకొండ బస్ స్టాండ్ నుంచి నర్సంపేట్, తొర్రూర్, భద్రాచలం వైపు వెళ్ళు బస్సులు బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్లాలని, వరంగల్ బస్ స్టాండ్ నుంచి హనుమకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జ్, రంగసాయిపేట్, నాయుడు పెట్రోల్ పంప్, ఉరుసుగుట్ట, అదాలత్, బాలసముద్రం మీదుగా బస్టాండ్ కు చేరుకోవాలన్నారు. ములుగు క్రాస్ రోడ్ నుంచి హనుమకొండ వైపు వెళ్ళు మోటార్ సైకిళ్ళు, కార్లు, ఆటోలు, ఇతర వాహనాలు అలంకార్, కాపువాడ మీదుగా హనుమకొండ బస్ స్టాండ్ వైపు వెళ్లాలని, హనుమకొండ నుంచి వరంగల్ వైపు వెళ్ళే మోటార్ సైకిళ్ళు, కార్లు, ఆటోలు, ఇతర వాహనాలు మార్కజీ రోడ్డు, కొత్తూర్ జెండా మీదుగా పెద్దమ్మగడ్డ రోడ్డు ద్వారా వెళ్లాలని, లేకుంటే అమృత జంక్షన్ నుంచి యాదవ నగర్ వైపుగా వెళ్ళాలని ప్రకటనలో పేర్కొన్నారు.

### నో పార్కింగ్..

వెయ్యి స్తంభాల గుడి వద్ద ఎటువంటి పార్కింగ్ సదుపాయములు లేవని పేర్కొన్నారు. వాహనాలను అమృత జంక్షన్ నుంచి వెయ్యి స్తంభాల గుడి వరకు అదే విధంగా అలంకార్ సర్కిల్ నుంచి వెయ్యి స్తంభాల గుడి వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని వెల్లడించారు. కావున భక్తులు సాధ్యమైనంత వరకు వాహనములు ఈ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ కోసం ప్రయత్నం చేయరాదని సూచించారు. ఇష్టారీతిలో పార్కింగ్ చేసి గుడికి వెళితే ఇతరులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుందన్నారు. నగర ప్రజలు, భక్తులందరూ ట్రాఫిక్ పోలీస్ సూచనలు పాటించి పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# ఎస్బీఐ ఎదుట కాంగ్రెస్ ధర్నా




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు గురువారం ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుప్రీం కోర్టును మరింత సమయం కోరడాన్ని, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తన లావాదేవీలను దాచడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్బిఐని కవచంగా వాడుకోవడాన్ని నిరసిస్తూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నక్కలగుట్ట స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బీజేపీ ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్బీఐని వాడుకుతున్నారన్నారని ఆరోపించారు. రికార్డులను తారుమారు చేసి పార్లమెంట్ ఎన్నికలు ముగిసేవరకు జాప్యం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఎలక్టోరల్ బాండ్స్ డేటా కోసం గడువు పొడిగించాలని ఎస్బీఐ సుప్రీం కోర్టును కోరడం అనుమానాలకు దారి తీస్తోందన్నారు. ఈ పథకం కింద స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించిందని ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారాన్ని మార్చి 6,2024లోపు బహిరంగపరచాలని, ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని ఆదేశించిందని తెలిపారు. ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా విస్తృతంగా స్వాగతించారన్నారు. 2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి రాజకీయ పార్టీలు సమిష్టిగా రూ.12,000 కోట్లకు పైగా అందుకోగా, బీజేపీ ఒక్కటే రూ.26,566.11 కోట్లను అందుకుంది, ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55శాతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్ యాదవ్, చీకటి శారద ఆనంద్, మానస రాం ప్రసాద్, మామిండ్ల రాజయ్య, మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబూ బాకర్, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com